సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
మంగళవారం 02, జూలై 2024 పేజీలు - 8

# తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ హనుమంత్ కే.జండగే



ఆత్మకూర్(ఎం), మేజర్‌న్యూస్ : ధరణి ధరఖాస్తులు పెండింగ్ లేకుండ పరిష్కరించాలని జిల్లా కలక్టర్ హనుమంత్ కే.జండగే రెవిన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని ఆత్మకూర్(ఎం) తహసీల్దార్ కార్యాలయంను సందర్శించి ధరణి పెండింగ్ ధరఖాస్తులను, ధరణి రిజిస్ట్రేషన్లను పరిశీలించారు. వీరి వెంట డిప్యూటి తహసీల్దార్ సఫియుద్దీన్, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

# నల్గొండ జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

## రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని బీట్ మార్కెట్ కాలనీలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ వల్ల 15000 కుటుంబాలు లోవోల్టేజి సమస్యను అధిగమిస్తాయని, రెండు నెలల్లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజనీర్లను ఆదేశించారు. నాణ్యమైన కేబుల్‌తో పాటు ఫెన్సింగ్ వేయాలని, 24 గంటలు సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ తర్వాత నల్గొండ జిల్లాను అభివృద్ధి చేస్తానని, 2004లోనే నల్గొండలో అండర్ గ్రౌండ్ డ్రైనూజీ, సీసీ రోడ్డు వేసామని, నల్గొండ మున్సిపాలిటీలో నూతనంగా విలీనమైన గ్రామాలకు తాగునీటి కోసం 200 కోట్లు కేటాయించామని, పట్టణంలో 90 కోట్ల రూపాయలతో నీలగిరి సాంస్కృతిక నిలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. భూమి ఇస్తే పట్టణంలో మరో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపడుతామని, టిహబ్‌తో పాటు, కలెక్టరేట్ వద్ద మరో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కడుతున్నామని, పట్టణంలో రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా మరో మూడు సబ్‌స్టేషన్లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యుత్‌శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తీసివేయాలని ఆదేశించారు. నల్గొండ టౌన్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతామని, సబ్‌స్టేషన్‌లన్నీ ఆరునెలల్లో పూర్తి చేసి లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తీసివేయాలని ఆదేశించారు. పల్గొండ టౌప్‌పే మోడల్‌గా తీర్చిదిద్దుతామని, సబ్‌స్టేషన్‌లన్నీ ఆరు నెలల్లో పూర్తి చేసి లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ ఈ చంద్రమోహన్, ఆర్డీఓ రవి, తదితరులు ఉన్నారు.

# పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ

నల్గొండ జిల్లా బ్యూరో



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35మంది అర్జీదారులకు నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించిన తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ రోజు వచ్చిన ఫిర్యాదులు భూసమస్యలు, వృద్దులు, భార్యపిల్లల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పట్ల అధిక ప్రాధాన్యత ఇస్తూ బాధితుల ప్రతి సమస్యకు స్పందిస్తూ పరిష్కరించే విధంగా కృషి చేయాలని, ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా కృషిచేస్తున్నాయని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తూ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థినిలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

సోమవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్‌బిసి కాలనీలో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ అనుకుంటే సాధించలేనిది ఏది లేదని, సామన్య కుటుంబంలో జన్మించి అబ్దుల్ కలాం రాకెట్‌ను కనుక్కోవడమే కాకుండా, భారతదేశ రాష్ట్రపతిగా పనిచేశారని, మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని బాగా కష్టపడి చదివి జిల్లాకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కెజిబివి పాఠశాల, కళాశాలకు స్పోర్ట్స్ కిట్స్‌తో పాటు చిన్న చిన్న రిపేర్లు, వాటర్ ట్యాంకు, రిపేర్ వంటివి ఇదివరకే చేయించడం జరిగిందని, పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదవడం విద్యార్థులు నాముషజగా భావించవద్దని, గ్రామీణ ప్రాంతం నుండి వస్తున్న విద్యార్థులకు గ్రామ ప్రాంతాల సమస్యలపై మంచి అవగాహన ఉంటుందని, అమ్మాయిలు దేనికి తీసిపోరని, స్త్రీ ఎంతో శక్తితో, పట్టుదలతో అన్ని విషయాలలో ముందు ఉంటుందని, చదువు అనే ఆయుధాన్ని ఉపయోగిస్తే ఏదైనా సాధించవచ్చని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌సిఓ అరుణకుమారి, ప్రిన్సిపల్ లలిత కుమారి, తదితరులు హాజరయ్యారు.

# నూతన డిసిసిబి అధ్యక్షుడిని సన్మానించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో



రైతు రాజ్యమే తమ లక్ష్యమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షునిగా కుంభం శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. డిసిసిబి అధ్యక్షుడిగా కుంభం శ్రీనివాస్ రెడ్డికి రైతులకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టమని, నల్గొండ జిల్లాలో బత్తాయి రైతులతోపాటు అన్ని రకాల పంటలు పండించే రైతులకు సేవ చేయవచ్చని, నల్గొండ డిసిసిబి చైర్మన్‌కి అందరి సహకారం ఉంటుందని తెలిపారు. పదవి ముఖ్యం కాదని, రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని, డిసిసిబి ద్వారా గతంలో వెయ్యికోట్ల విద్యారుణాలు ఇవ్వడం జరిగిందని, ఇప్పుడు దాన్ని అధిగమించి రుణాలు ఇవ్వాలని సూచించారు. ప్రస్తుం 25 కోట్ల రూపాయల టర్నోవర్‌తో బ్యాంకు ముందకు సాగుతున్నదని, దానిని 300 కోట్లకు తీసుకెళ్లాలన్నారు. రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని నూతన డిసిసిబి అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడతామని, రోడ్డు భవనాలు, నీటి పారుదల శాఖల మంత్రుల అందరి సహకారంతో జిల్లాలోని రైతులకు సేవలందిస్తానని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, డిపిసిఎంఎస్ అధ్యక్షులు బొల్ల వెంకట్రెడ్డి, డీసిసిబి సీఈవో శంకర్రావు, డిసిసిబి ఎన్నికల నిర్వాహకులు, డిసిఓ కిరణ్ కుమార్ ఉన్నారు.

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

8లో

సూర్య



# సాలయ్య మృతి బాధాకరం

## కుంభం శ్రీశైలం గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కురుమేడు గ్రామానికి చెందిన చిక్కొండ సాలయ్య మృతి బాధాకరమని బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాదిరి. శ్రీశైలం, నాదిరి నర్సింహా, చిక్కొండ సత్తయ్య, జడ రాములు, మహేష్ పాల్గొన్నారు.

## పదవి కోసం కాదు ప్రజలకు సేవ చేయాలనే

# రాజకీయాల్లోకి ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో గత 30 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చానని పదవి ఉన్న లేకున్న ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు.సోమవారం ఎంపీపీ, జెడ్పిటీసీ, ఎంపీటీసీల పదవి కాలం ముగుస్తున్న సందర్భంగా మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ పదవి వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ తన 30 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉండి అనేక స్వచ్ఛంగా కార్యక్రమాలు చేశానని,2019లో ఎంపీపీగా ప్రజలు అవకాశం కల్పించారని తెలిపారు.తను ఎంపీపీగా పదవి బాధ్యలు చేపట్టిన నుండి మండలంలోని ప్రజాప్రతినిధులు,అధికారులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు.మహిళా సంఘాలను ప్రోత్సహించడం, మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం,అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అన్ని రంగాల్లో గ్రామాలను ముందుకు తీసుకపోవడానికి కృషి చేశానని తెలిపారు.అదేవిధంగా కరోనా సమయంలో దేశంలో ఎక్కడ వేయని వాక్సిన్‌ను బీబీనగర్ మండలంలో ప్రజలకు వేయించి కరోనాను అరికట్టామని తెలిపారు.గ్రామాల్లో మొక్కలు నాటి పచ్చదనాన్ని నెలకొల్పమని అన్నారు. పదవిలో ఉన్న లేకున్న ప్రజలకు ఎల్లవేళ్లల అందుబాటులోనే ఉంటానని తెలిపారు. తనకు సహకరించిన ప్రజలకు ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.జెడ్పిటీసీ గోళి ప్రణీతపింగల్ రెడ్డి మాట్లాడుతూ తను ఎంపీపీగా,జెడ్పిటీసీగా 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకపోయానని ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్ననని తెలిపారు.ఎంపీటీసీలు పంజాల రామాంజనేయులు గౌడ్,గోళి నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో 5 సంవత్సరాల కాలంలో ఎంపీటీసీ నిధులు లేకపోయిన సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని,ఓటు వేసి గెలిపించిన ప్రజలకు న్యాయం చేయడానికి కృషి చేశామని తెలిపారు.అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి ఎంపీపీ,జెడ్పిటీసీ,ఎంపీటీసీలను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంపీటీసీలు,మాజీ సర్పంచ్‌లు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు,వివిధ శాఖాల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# యాస భుజంగా రెడ్డి సేవలు చిరస్మరణీయం




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు యాస భుజంగా రెడ్డి బీజేపీ పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సురకంటి జంగా రెడ్డి అన్నారు.సోమవారం యాస భుజంగా రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి నివాసంలో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గడ్డం జంగా రెడ్డి, పదరాజు ఉమాశంకర్, నల్లమస శేఖర్ గౌడ్, పాదం శ్రీశైలం, తోట వెంకటేష్, ఉప్పలచారి, కసగోని కొండల్, గోరుకంటి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి

## – కొడారి వెంకటేశ్





భువనగిరి, మేజర్‌న్యూస్ ః జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అరకొర సిబ్బందితో మరియు అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నదని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేశ్ అన్నారు.ఈ సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని పరిశీలించి మాటలాడుతు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ఎక్స్‌రేడిపార్ట్‌మెం ట్‌లో ఉన్న ఎక్స్‌రే పరికరం గత సంవత్సరం నుండి చెడిపోయి ఉన్న దానిని పట్టించుకున్న నాథుడు లేడని వాపోయారు.ప్రతి రోజు జిల్లా ఆసుపత్రికి సుమారుగా 40 మంది రోగులు ఎక్స్‌రే కోసం వస్తున్న కేవలం 10నుండి 15 మందికి మాత్రమే ఎక్స్‌రేలు తీస్తున్నారని అది కూడ డైరెక్ట్‌గా తీయడం వలన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయని అన్నారు.జిల్లా ఆసుపత్రిలో మరియు టీ హబ్‌లో మరియు ఎమర్జెన్సీలో ఆరుగురు రెడియోలాజికల్ టెక్నిషియన్స్ ఉండాలి కాని కేవలం మూగ్గురు మాత్రమే కలరని అన్నారు.అదేవిదంగా ఈసిజీ తీసేవారు లేకపోవడంతో రెడియోలజిస్ట్‌లతోనే తీయిస్తున్నారని అన్నారు.దారు ఉపయోగించు కునే టాయిలెట్స్ కూడ సరిగిలేవని,అది కూడ ధీనవాస్థలో ఉన్నదని అన్నారు. ఆసుపత్రి నిర్వహణకు వేలాది రూపాయలు విడుదలవుతున్న ఆసుపత్రిలో మౌళిక వసతులు కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారని అన్నారు.ఇకనైన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే,ఎంపి చామల కిరణ్ కుమార్‌రెడ్డి,జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తక్షణమే స్పందించి ఆసుపత్రిలో తగిన సిబ్బంది, పరికరాలు, మౌళిక వసతులు కల్పించాలని కోరారు.

# విధ్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## – ఎస్‌ఎఫ్‌ఐ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః జిల్లా కేంద్రంలో ఈనెల 14,15 తేదిలలో జరుగుతున్న విధ్య మరియు వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో కరపత్రాలను ఆవిష్కరించారు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ,కార్యదర్శులు లావుడియా రాజు.ఈ సందర్భంగా మాటలాడుతు విద్యర్థులు ఎదుర్కోంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలను చేస్తున్నది ఎస్‌ఎఫ్‌ఐ అని తెల్పారు.ప్రస్తుతం విద్య అగమ్యగోచరంగా తయారైనదని తెల్పారు.నూతనంగా ఏర్పాడిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య పట్ల నిర్లక్ష్యదోరణిని ప్రదర్శిస్తున్నాయని ఆరోపించారు.కళాశాలు మరియు పాఠశాలు మొదలైన కూడ నేటికి సరైన మౌళిక వసతులు కల్పించడంలేదని తెల్పారు.విద్యార్థుల సంఖ్యకు సరిపోయే సావెంజర్లు లేరని వాపోయారు.ఇప్పటికి పూర్తి స్థాయిలో పుస్తకాలు, నోటుబక్స్ ఇవ్వలేదని తెల్పారు.ఇటివల జరిగిన నీట్ పరీక్ష అవకతవకలకు దారి తీసిన నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెల్పారు.విద్యార్థుల సమస్యలపైన ఉద్యమిస్తున్న విద్యార్థులను బహిస్కరిస్తు విద్యకు దూరం చేస్తున్నారని అన్నారు.ఈ తరుణంలో విద్యార్థుల నాయకులను మరింత చైతన్య వంతం చేసేందుకు శిక్షాణ తరగతులను నిర్వహిస్తున్నట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,సహయ కార్యదర్శి ఈర్ల రాహుల్,జిల్లా కమీటి సభ్యులు జగన్ నాయక్,నాయకులు విష్ణు,అభిషేక్,తరుణ్,ప్రణయ్,అనూష,ప్రతిమ పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి శ్రీనివాసా రియల్ ఎస్టేట్ ఆఫీస్ ప్రారంభం

## ఎస్‌ఆర్‌ఎం స్కూల్ నిర్వాహకులు కేశినేని శ్రీదేవి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని బాబు



కోదాడ, మేజర్ న్యూస్ : హుజూర్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీలక్ష్మి శ్రీనివాసా రియల్ ఎస్టేట్ ఆఫీస్‌ను ఎస్‌ఆర్‌ఎం స్కూల్ నిర్వాహకులు కేశినేని శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్నేని బాబు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఇళ్లు, ప్లాట్లు, వ్యవసాయ భూముల కొనుగోలుదారులు, అమ్మకందారులకు న్యాయం చేసి అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. కట్టెబోయిన శ్రీనివాస్ యాదవ్, నిర్వాహకులు తొగరు రమేష్, పోటు కోటేశ్వరరావు, శివరాం యాదవ్, రావెళ్ల కృష్ణారావు, మండవ శ్రీనివాసరావు, కందిబండ వెంకటేశ్వర్లు, తుమ్మలపల్లి భాస్కరరావు, సుంకర అజయ్ కుమార్, నలజాల శ్రీనివాస్, సురభి రాము, లైటింగ్ ప్రసాద్, మల్లెల రామయ్య, దొంగరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



### అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపితే

# కఠిన చర్యలు తీసుకుంటాం

### ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : అక్రమంగా బెల్ట్ షాప్‌లు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం అని ఎస్సై చందా వెంకటేశ్వర్లు బెల్ట్ షాప్ నిర్వాహకులను హెచ్చరించారు. మండలంలోని రావిగూడెం గ్రామానికి చెందిన సత్తయ్య అనే వ్యక్తి అక్రమంగా బెల్ట్ షాప్ నడుపుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు సోమవారం తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 6.120 లీటర్ల మద్యం పట్టుబట్టినట్లు దీని విలువ 6,732 రూపాయలు ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.అట్టి మద్యాన్ని సీజ్ చేసి కేస్ నమోదు చేసినట్లు తెలిపారు. ఇంకా గ్రామాలలో ఎవరైనా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వైన్ షాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని వైన్ షాపు నిర్వాహకులకు సోమవారం స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు నోటీసులు జారీ చేస్తూ వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.అనంతరం వారితో మాట్లాడుతూ ఏట్టి పరిస్థితిలోను బెల్ట్ షాపులు నిర్వాహకులకు మద్యం అమ్మకూడదని సూచించారు.తప్పునిసరిగా స్లిప్పులను నిర్వహించాలని కోరారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

### దర్యాప్తు చేస్తున్న చింతపల్లి పోలీసులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అనుముల మండలం కొట్టాల గ్రామం నుండి బొమ్మిశెట్టి నాగేశ్వరరావు తండ్రి సోమయ్య, వయసు 50 సంవత్సరాలు అని వ్యక్తి తన యొక్క హొండా షైన్ బండి పైన కొట్టాల గ్రామంలో నుండి హైదరాబాదులో ఉన్న తన భార్య, కొడుకు బిడ్డలను చూడడం కొరకు వెళుతుండగా మార్గమధ్యలో కుర్మెడ్ గేటు దగ్గరకు రాగానే జావిద్ వెల్డింగ్ షాప్ వద్ద ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో స్కిడ్ అయ్యి రోడ్డు వెంబటి ఉన్నగ్రానైట్ రాయికి బలంగా ఢీకొని గాయాలు అయినాయి. స్థానికులు హైదరాబాద్ తీసుకెళ్లగా చికిత్స పొందుతూ సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో సోమవారం సాయంత్రం 6:30 గంటలకు చనిపోయినాడు. చనిపోయిన బొమ్మిశెట్టి నాగేశ్వరరావు యొక్క కొడుకు అయిన బొమ్మిశెట్టి సోమేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చింతపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు చింతపల్లి ఎస్సై బి.యాదయ్య తెలిపారు.

# 10వ తరగతి విద్యార్థులకు జామెట్రి బాక్స్‌ను అందించిన డా॥ప్రమీల



భువనగిరి మేజర్‌న్యూస్ : సోమవారం భువనగిరి పట్టణంలోని గంజ్ ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్‌లోని 10వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థులకు సార్స్ సంస్థ అధ్యక్షురాలు డా॥ప్రమీల చేతుల మీదగా అందించారు. ఈ సందర్భంగా డా॥ప్రమీల మాటలాడుతు తన స్నేహితురాలు ర్.అనిత లండన్‌లో నివాసం ఉంటు,తన అమ్మ చనిపోయిన రోజు సందర్భంగా విద్యార్థులకు జామెట్రి బాక్స్‌లను అందించారని తెల్పారు.విద్యార్థులు భాగా చదువుకుని ఉన్నత స్థితికి పోవాలని కోరారు.రాబోవు రోజులలో విద్యార్థులకు మరింత సేవ కార్యక్రమములను నిర్వహిస్తానని తెల్పారు.ఈ కార్యక్రమములో ఎచ్ఎం రేణుక,టీచర్స్ ఉపేంద్ర,చంద్రయ్య,మల్లేష్,పావని పాల్గొన్నారు.

# పోరుబాట ద్వార ప్రజా సమస్యలు వెలుగులోకి వస్తున్నాయి

### - ఎండి జహంగీర్



భువనగిరి మేజర్‌న్యూస్ః సిపిఎం పోరుబాట ద్వార ప్రజా సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు.యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఈనెల 1వ తేది నుండి 30వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా పోరుబాట కార్యక్రమములో భాగంగా పల్లె పల్లెనా,మున్సిపాల్ వార్డులలో పోరుబాట పేరుతో ప్రజల సమస్యలను తెలుసుకుంటు ,ప్రజలతో కలసిపోవడం జరుగుతుందని ,అందుకే గ్రామీణ స్దాయిలో అనేక ప్రజా సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని జహంగీర్ తెల్పారు.ఈ సందర్బంగా భువనగిరి పట్టణంలోని సుందరయ్య భవనంలో పోరుబాట కు సంబందించిన కరపత్రంను విడుదల చేసినారు.ఈ సందర్భంగా మాటలాడుతు గత 10 సంవత్సరాలలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం గ్రామాలను అబివృద్ది చేయడానికి సరైన విధంగా నిధులను విడుదల చేయలేదని అన్నారు.కాని సర్పంచులు అప్పులు చేసి కొంత మేరకు అయిన గ్రామాలను అబివృద్ది చేయాలని చూసారని తెల్పారు.గ్రామ పంచాయితిలకు రావలసిన నిధులు రాకపోవడంతో అబివృద్దికి ఆమడదూరంలో గ్రామాలు ఉన్నాయని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న గ్రామ పంయితిలకు ప్రత్యేక అధికారులను నియమించలేదని అన్నారు.గ్రామ పంచాయితిలకు నిధులు విడుదల చేయకుంట ఎలా అబివృద్ది చెందుతాయని ప్రశ్నించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టి గ్రామాలలో తిరుగుతు ప్రజా సమస్యలపై అధ్యయనం చేసి ,అవి పరిష్కారం అయ్యేటంత వరకు పోరాటం చేస్తామని తెల్పారు.ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ,నరసింహ,జిల్లా కమీటి నాయకులు మాయ కృష్ణ,గడ్డం వెంకటేశ్,నాయకులు లావుడ్య రాజు,చింతల శివ,వేముల నాగరాజు,ఈర్ల రాహుల్,రాంబాబు పాల్గొన్నారు.

# కలెక్టర్ హనుమంత్ కే.జండగేకు వినతి పత్రం ఇచ్చిన దబ్బుటి శేఖర్

భువనగిరి, (చౌటుప్పల్)మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మున్సిపాలిటి కార్యలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న సిబ్బంది శ్రీకాంత్ దురుసుగా మాటలాడుతు ,బెదిరింపు కాల్స్ చేపిస్తున్న శ్రీకాంత్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని,తగు న్యాయం చేసి,రక్షణ కల్పించాలని ప్రజావాణి కార్యక్రమములో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన దబ్బుటి శేఖర్.

# బీజేపీ వైఖరికి నిరసనగా ప్లకార్డులతో ఎంపి చామల కిరణ్ కుమార్ నిరసన




భువనగిరి, మేజర్‌న్యూస్ : దేశంలోని వివిధ రాష్ట్రాలలోని బీజేపీయేతర ప్రభుత్వాలపై బీజేపీ వైఖరికి నిరసనగా పార్లమెంట్ ఆవరణలో ఇండియా కూటమి ఎంపిలు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి ప్లకార్డ్‌తో నిరసన కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా మాటలాడుతు ఈడీ, సీబీఐలను స్వంత సంస్దలుగా వాడుకుని బీజేపీయేతర ప్రభుత్వ మంత్రులను ఆరెస్టు చెయడం దుర్మార్గం అని నిరసన తెల్పారు.

# రేషన్ సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలి

### - బట్టుపల్లి అనురాధ



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 1వ వార్డులో రేషన్ సబ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరుతు సిపిఎం పట్టణ కమీటి ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమములో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రంను ఇచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ మాటలాడుతు 1వ వార్డు ప్రారంబంలో ఉన్న రేషన్ షాపుకు చివరలో ఉన్న వివేరా హోటల్ వెనకవైపు ఉన్న ప్రజలు ఇక్కడకి రావాలంటే సుమారు కొలోమీటర్ దూరం,రోడ్డు మొత్తం కంప చెట్లతో నిండి ఉండడం, ఒక రోజు పని వదులుకుని ఉండడం,వృద్దులకు రావడం చాలా ఇబ్బందులు కలవని తెల్పారు.అందేకు సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయకృష్ణ,పట్టణ కమీటి సభ్యులు బందేల ఎల్లయ్య,వల్దాసు అంజయ్య,రియాజ్,తరుణ్,విక్రమ్,రాజ్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బోరు బండి వర్కర్ మృతి

మునగాల, మేజర్ న్యూస్ : మునగాల మండలం తాడ్వాయి సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు పై నడుచుకుంటూ వెళుతున్న ఇద్దరు వ్యక్తుల కు విజయవాడ నుండి హైదరాబాద్‌కు వెళుతున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటన లో ఆఇద్దరిలో గజేంద్ర అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందారు. మరో వ్యక్ లచిన్‌కు తీవ్ర గాయాలు కాగా అతడిని సూర్యాపేట ఏరియా ఆసుపత్రినుండి హైదరాబాద్‌కు తరలించారు. వీరు ఇద్దరు బోరు బండిపై పని చేస్తున్నట్లు వీరు ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం లోని కొండదాం జిల్లా ఉప్ప తాడ గ్రామానికి చెందిన వారుగా స్థానికులు తెలిపారు. బోర్ ఓనర్ సూడి భాస్కర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అంజిరెడ్డి తెలిపారు.

# సింగరేణి సీఎండిని కలిసిన సేవాలాల్ సేన నాయకులు



కోదాడ, మేజర్ న్యూస్ : సింగరేణి సీఎండి బలరాం నాయక్‌ను సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర కన్వీనర్ మాలోత్ సైదా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# సిపిఎం శిక్షణ తరగతులు ప్రారంభం

## ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తరతరాలుగా సమాజంలో అసమానతలు సృష్టిస్తూ మనిషిని మనిషే దోపిడి చేసే వ్యవస్థ పోవాలి సమ సమాజ స్థాపన జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం నల్లగొండ నియోజక వర్గ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నల్లగొండ ఎఫ్‌సిఐ ఫంక్షన్ హాల్ లో జరిగినవి. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో నేటికీ కూడు, గూడు, నీడ, లేని ప్రజలు ఉన్నారని ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించి భూమిలో వాటా పనికి తగ్గ వేతనంకై పోరాడుతామని తెలిపారు. నేడు కేంద్రంలోని బిజెపి పాలకులు దోపిడీదారులకు పెట్టుబడిదారులకు ఈ దేశ సంపదను కారుచౌకగా కట్టబెట్టి మానవ శ్రమను దోపిడీ చేయుటకు అవకాశం కల్పిస్తుందని అన్నారు. కులం పేరా మతం పేరా మనుషుల మధ్య చీలికలు సృష్టిస్తూ యదేచ్ఛగా తమ స్వార్ధ రాజకీయాలు నడుపుతుందని విమర్శించారు. ప్రజలు చైతన్యవంతమై పోరాడి ఈ విధానాలను మార్చాల్సిన అవసరం ఉందని ఏకైక మార్గం మార్క్సిస్ట్ సిద్ధాంతమే పరిష్కార మార్గమని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం వ్యవసాయ కార్మికులకు సరియగు వేతనాలు అందించాలని అన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పోరాటంలోకి రావాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం పూట రాజకీయ శిక్షణ మిరియం వెంకటేశ్వర్లు కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర బోధించారు. మధ్యాహ్నం సిపిఎం రాష్ట్ర నాయకులు సోమయ్య పార్టీ ప్రజాసంఘాల నిర్మాణం బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, సయ్యద్ హాశం, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, దండెంపల్లి సత్తయ్య నన్నూరి వెంకట రమణారెడ్డి, తుమ్మల పద్మ, కొండ అనురాధ, మండల కార్యదర్శి మన్నెం బిక్షం, కందుల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్‌ను ప్రారంభం చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తానని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని బీట్ మార్కెట్ కాలనీలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ సబ్ స్టేషన్ వల్ల 15000 కుటుంబాలులో వోల్టేజి సమస్యను అధిగమిస్తాయని, రెండు నెలల్లో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఇంజనీర్లను ఆదేశిచారు. నాణ్యమైన కేబుల్‌తో పాటు, ఫెన్సింగ్ వేయాలని, 24 గంటలు సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేయాలి ఆదేశించారు. హైదరాబాద్ తర్వాత నల్గొండ జిల్లాను అభివృద్ధి చేస్తానని, 2004లోనే నల్గొండలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు వేసామని, నల్గొండ మున్సిపాలిటీలో నూతనంగా విలీనమైన గ్రామాలకు తాగునీటి కోసం 200 కోట్ల కేటాయించామని, పట్టణంలో 90 కోట్ల రూపాయలతో నీలగిరి సాంస్కృతిక నిలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. భూమి ఇస్తే పట్టణంలో మరో సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపడతామని, టీ హబ్‌తో పాటు, కలెక్టరేట్ వద్ద మరో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను కడుతున్నామని, పట్టణంలో రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా మరో మూడు సబ్‌స్టేషన్‌లకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.అలాగే పట్టణానికి అవసరమైన ట్రాన్స్ఫార్మర్లను ఇస్తామని, నల్గొండ పట్టణంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు 10 ఎం ఎల్ డి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 30 కోట్ల మంజూరు చేశామని, 700 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, ఎవరికీ నష్టం చేయమని, మార్కెట్ ధర కన్నా ఎక్కువ నష్టపరిహారం ఇస్తామని, ఎస్ ఎల్ బి సి కాలనీ వద్ద అన్ని వసతులతో మల్టీపర్పస్ హాస్టల్‌ను కట్టనున్నామని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాలని ప్రభుత్వాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన తీసివేయాలని ఆదేషించారు. నల్గొండ టౌన్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతామని, సబ్‌స్టేషన్‌లన్నీ ఆరు నెలల్లో పూర్తి చేసి లోఓల్టేజీ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ట్రాన్స్‌కో ఎస్.ఈ చంద్రమోహన్, ఆర్డిఓ రవి తదితరులు ఉన్నారు.

## మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్‌గా

# పదవీ బాధ్యతలు చేపట్టిన ఏపాల సత్యనారాయణ రెడ్డి



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారము సూపరింటెండెంట్‌గా పదవీ భాధ్యతలు ఏపాల సత్య నారాయణ రెడ్డి చేపట్టారు. వీరు ఆర్. డబ్ల్యూ.యస్, మిషన్ భగీరథ, నల్లగొండ నుండి బదిలీ పై వచ్చారు. వీరు ప్రస్తుతం తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# పట్టు మహోత్సవంనకు హాజరైన పిల్లి రామరాజు యాదవ్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 8వ వార్డు అక్కలాయిగూడెం వాస్తవ్యులు కునుకుంట్ల నాగరాజు యాదవ్ - నాగమ్మల దంపతులు కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణం మహోత్సవం కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్.

# శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సుప్రభాత సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లాలో వెలసిన శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో దైవ కార్యక్రమములు ప్రారంబించినారు. ఉదయ కాలం నుండే భక్తులు సుప్రభాత సేవలో తరించినారు.

# శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో సహస్రనామార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ ః శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వేద పండితుల చేత ఉదయం 7 గంటలకు స్వామి వారికి వేయి నామాలతో సహస్రనామార్చన కార్యక్రమమును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు తులసీదళాలు, పలు రకాల పూలతో సహస్రనామార్చనను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకొండ ఎమ్మెల్యేకు మంత్రి వర్గంలో చోటు కల్పించాలి



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ ః గుర్రపుతండ గ్రామంలో బాలు నాయక్‌కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని గ్రామశాఖ అధ్యక్షులు జైపాల్ సింగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జైపాల్‌సింగ్ మాట్లాడుతూ 1978 నుండి 2004 వరకు స్థానికేతర గిరిజనులు శాసనసభ్యులు పదవులు అనుభవించారు. దాదాపు 26 సంవత్సరాలు అనేక కారణాల దృష్ట్యా అభివృద్ధికి నోచుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికి దేవరకొండ నియోజకవర్గం నేరడుగొమ్ము, చందంపేట, పిఎపల్లి మండలాల్లోని చాలా గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నటువంటి ఎన్నో గ్రామాలను చూస్తున్నాము. అత్యవసర సమయంలో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇచ్చి ఎన్నో సంవత్సరాలుగా వెనకబడి నటువంటి గిరిజన నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్షుడిగా చింతల లింగయ్య

కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : సెంట్రింగ్ యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా చింతల లింగయ్య, ఉపాధ్యక్షుడిగా దేవపంగు సత్యనారాయణ, కోశాధికారిగా ఏదుపాటి కొండలరావు, గౌరవ అధ్యక్షుడిగా రసూల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 సంవత్సరాలుగా సెంట్రింగ్ రేట్లు పెంచలేదన్నారు. ప్రస్తుతం ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ధరలు పెంచినట్లు వివరించారు. సహకరించాలని కోరారు. సభ్యులు సైదులు, సత్యనారాయమ, రామారావు, నాగరాజు, పి వెంకటేశ్వర్లు, ప్రేమ్ కుమార్, అప్పారావు, చిన్ని, కొండారెడ్డి, రాంబాబు, తిరుమలరావు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



నూతనకల్, మేజర్‌న్యూస్ : జాతీయ వైద్యుల దినోత్సవాన్ని సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారిని కీసర ఆశ్రిత రెడ్డిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ తారమ్మ, మాణిక్యమ్మ, చిన్ని, వెంకటరెడ్డి, సునీత, జగన్నాథ్ రెడ్డి, జ్యోతి, రజిని, నాగమణి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

***లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ ఆధ్వర్యంలో :*** లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్




ఆధ్వర్యంలో సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మండలకేంద్రంలోని సమతా పారామెడికల్ కాలేజీ ఆవరణలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ఏలేటి నారాయణ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో వైద్యుల సేవలు వెలకట్టలేనివని అందుకే పెద్దలు వైద్యో నారాయణో హరి అన్నారంటూ వైద్యుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా సూర్యా పేట విజయకృష్ణ నర్సింగ్ హెూమ్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ విజయలక్ష్మి లను, గుండె స్పెషలిస్ట్ డాక్టర్ కటకం అనిల్ కుమార్, మండల వైద్యాధికారిని డాక్టర్ ఆశ్రీతా రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రవికుమార్ లను షాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి లయన్ బందు కృష్ణయ్య, కోశాధికారి లయన్ నాగం సుధీర్ రెడ్డి, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ షేక్ నాగుల్ మీరా,బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ లయన్ సాబాది వెంకట రెడ్డి,బాషనపల్లి మల్లయ్య, లయన్ షేక్ యాకుబ్ అలీ, లయన్ కోన గంగరాజు, లయన్ బయ్య రవీందర్, లయన్ మొహమ్మద్ ఇమామ్ అలీ, లయన్ చురికంటి విజయ్ రెడ్డి, లయన్ రామస్వామీ, లయన్ దీకొండ వీరన్న, లయన్ మిత్రులు పాల్గొన్నారు.

***చండూర్ :*** వైద్యో నారాయణ హరిః ఏ జీవికైనా ప్రాణం పోసేది అమ్మ. అదే జీవి



అనారోగ్యం పాలైతే ఔషదాన్ని ఇచ్చి పునర్జన్మను ప్రసాదించేది వైద్యుడు అని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. సోమవారం నాడు డాక్టర్స్‌డే సందర్భంగా స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియాం స్కూల్ నందు స్థానిక డాక్టర్లను ఘనంగా సన్మానించి మాట్లాడారు. అదేవిధంగా రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 20 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యవసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఈ సంవత్సరం సరుకులు పంపిణీ కార్యక్రమంలో సోమవారం నాడు స్థానిక విద్యాసంస్థల యందు ఏడవ నెల డాక్టర్ల చేత పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో మా కుటుంబం సంపాదించిన సంపాదనలో కొంత శాతం నిరుపేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో మా కుటుంబ సభ్యులంతా ఆలోచించి తీసుకున్న నిర్ణయం అని, భవిష్యత్తులో మరెన్నో సేవకార్యక్రమాలు గాంధీజీ ఫౌండేషన్ తీసుకువస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ నర్సింహ్మా, డాక్టర్ రవి, వెంకట్, రాంప్రసాద్, చేనేత పరిరక్షణ సమితి అధ్యక్షులు రాపోలు ప్రభాకర్, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, ముపిని సమత, కోడి ప్రీతి, బుషిపాక యాదగిరి, బోడ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

***భువనగిరి :*** డాక్టర్స్ డేను పురష్కరించుకుని బిజెపి ఆద్వర్యంలో భువనగిరి పట్టణం



లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బార్గవ్,డాక్టర్ రమ్య,డాక్టర్ నజియా అదేవిదంగా ప్రైవేటు ఆసుపత్రులలో డాక్టర్ అజయ్ కుమార్,డాక్టర్ కరుణ్ రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్,డాక్టర్ పారిజాతలను ఘనంగా సన్మానించి వారికి భగవద్గీతలను అందించారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపాల్ కౌన్సిలర్,పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాటలాడుతు డాక్టర్లు తల్లిదండ్రులతో సమానం అని కొనియాడినారు. తల్లి బిడ్డకు జన్మనిస్తే డాక్టర్లు పునఃజన్మనిచ్చారు అని తెల్పారు. ఈ సందర్భంగా డాక్టర్లుకు శుభాకాంక్షలు తెల్పారు. ఈ కార్యక్రమములో చందా మహేందర్ గుప్తా,రత్నపురం శ్రీశైలం, రాళ్లబండి కృష్ణ,పట్నం కపిల్,కానుకుంట్ల రమేష్,కొలిచెలిమి మల్లిఖార్జున్, కడారి కృష్ణ,ఎండి మహముద్ తదితరులు పాల్గోన్నారు.

***భువనగిరి :*** డాక్టర్స్ డే సందర్భంగా భువనగిరి మున్సిపాలిటి 8వ వార్డు కౌన్సిలర్



పంగరెక్క స్వామి డాక్టర్లకు శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్భంగా భువనగిరి పట్టణంలోని డాక్టర్ రాధకృష్ణమూర్తి ఆసుపత్రిలో డాక్టర్ రాధకృష్ణమూర్తి జన్మదినం సందర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమములో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెల్పారు. ఈ సందర్బంగా డా॥రాధకృష్ణమూర్తిని ఘనంగా సన్మానించారు. అనంతరం మాటలాడుతు కరోనా సమయంలో డాక్టర్లు చేసిన సేద వెలకట్టలేనిది అని తెల్పారు. రాష్ట ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం అని తెల్పారు. ఈ కార్యక్రమములో డాక్టర్లు ఈఎస్ఐ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రశాంత్ కుమార్, కర్ణాకర్, రిత్విక్, మధు, రాజు కుమార్, సాయి, మహేష్, నర్సులు స్వప్న, ఆశ్విని, అనుష, శ్రీలత, పల్లవి, భార్గవి, భవాని తదితరులు పాల్గోన్నారు.

***యాదగిరిగుట్ట :*** డాక్టర్స్ డే సందర్భంగా యాదాద్రి జిల్లా యాదగిరిగుట్టలోని



తిరుమల నర్సింగ్ హెూంలో డాక్టర్ ముడుంబై గిరిధర్‌ను సోమవారం యాదగిరిగుట్ట జర్నలిస్టులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్న గిరిధర్ సేవలను కొనియాడారు. 24 గంటలు అందుబాటులో ఉంటూ తన వైద్యంతో ప్రజలను కాపాడుతున్న గిరిధర్ సేవలు వెలకట్టలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గుండ్లపల్లి శ్రీరాం గౌడ్, బి.అమరనాథ్ మాటూరి ప్రభాకర్ గౌడ్, గొట్టిపర్తి ఉపేందర్ గౌడ్, గౌలీకార్ భానుప్రకాశ్, నల్లా ఇంద్రసేనా రెడ్డి, బుక్కాల నరేష్, పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ స్పోజ్‌ను దుర్వినియోగం చేసిన వెంకట రెడ్డిని సస్పెండ్ చేయాలి

## జిల్లా యూటియఫ్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఉపాధ్యాయ బదిలీల్లో స్పౌస్ దుర్వినియోగపర్చి జడ్పీహెచ్ఎస్ గుండ్రాంపల్లి మండలం చిట్యాల బదిలీపై వచ్చిన ఏ.వెంకట రెడ్డి బదిలీని రద్దు పరచి, సస్పెండ్ చేయాలని టిఎస్‌యూటీఎఫ్ నల్లగొండ జిల్లా కమిటీ డిమాండ్. నల్లగొండ జిల్లాలో ఉపాధ్యాయ బదిలీల్లో ఏ.వెంకటరెడ్డి బకలవాడీ మండలం మిర్యాలగూడ వారి యాదాద్రి భువనగిరి జిల్లా అరూరు మండలం వలిగొండ ప్రధానోపాధ్యాయులు స్పౌజ్ పదోన్నతి పొంది వెళ్లడం జరిగింది. వారు మిర్యాలగూడెం పనిచేస్తున్నప్పుడు వారి స్పోజ్ సర్టిఫికెట్ను ఉపయోగించుకొని వెంకట్ రెడ్డి బదిలీకి దరఖాస్తు చేశారు. మిర్యాలగూడ నుంచి పదోన్నతి పై పోయిన తర్వాత స్పౌజ్ తొలగించుకోకుండా, ఉపయోగించుకొని నిబంధనలకు విరుద్ధంగా జడ్.పి.హెచ్.ఎస్ గుండ్రంపల్లి చిట్యాలకు వచ్చినారు. ఇది నిబంధనలకు విరుద్ధమని, రాతపూర్వకంగా జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన ఇంతవరకు ఎలాంటి క్రమశిక్షణ చర్యలు గాని, రద్దు చేయలేదు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు అక్రమ బదిలీని చేసి రద్దుచేసి, సదరు వ్యక్తి పై క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెండ్ చేయాల్సిందిగా నల్లగొండ జిల్లా కమిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశంలు డిమాండ్ చేశారు.

# ఘనంగా ముత్తు జన్మదిన వేడుకలు

## గజమాలతో సత్కారం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని రిజర్వాయర్ ఎదురుగా ఉన్న శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల ముత్తు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు గజమాలతో సత్కరించారు. కేక్ కటింగ్ లో పలువురు పాల్గొన్నారు. ట్రస్ట్ సభ్యులు మొగిలి. కిషన్, కళ్యాణ్,అభిమానులు, రిపోర్టర్స్ తదితరులు ఉన్నారు. ముత్తుని ట్రస్ట్ సభ్యులు అభిమానులు రిపోర్టర్స్ శాల్వా కప్పి ఘనంగా సన్మానించారు. లింగం, అశోక్, విజయ్, భాస్కర్, విటల్ తదితరులు ఉన్నారు.

# రైతు భరోసా పై రైతుల అభిప్రాయ సేకరణ

## - ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం

## - అభిప్రాయాలు వెల్లడించిన రైతులు

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రం సోమవారము ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యలయం వద్ద చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, అధ్యక్షతన మరియు జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ సమక్షంలో రాష్ట ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా పథకం పై సందర్భంగా రైతులనుండి వారి వారి అభిప్రాయాలు, సూచనల గురించి ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతుల యొక్క అభిప్రాయం మరియు సూచనలను సేకరించి జిల్లా స్థాయి అధికారి ద్వారా, రాష్ట్ర వ్యవసాయ శాఖ, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రయంలో మండల వ్యవస్థాయ అధికారి ఎజాజ్ అలీఖాన్, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, సహకార శాఖ సీనియర్ అసిస్టంట్ లక్ష్మి, సీఈవో బాల్ రెడ్డి,సంఘం డైరెక్టర్లు, ఏఈఓలు శ్వేత, నరేష్, శిరీష, పవిత్రన్, క్రాంతి, ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు.








# వృద్ధురాలు మృతి



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో నివసించే ముద్రబోయిన సత్తెమ్మ(65) తన నివాసంలో మరణించి ఉన్నదని ఎస్సై శ్రీకాంత్ రెడ్డి సోమవారం తెలిపారు. సుమారు మూడు రోజులుగా ఎవరు చూడకపోవడం వలన శవం కుళ్లిన స్థితిలో ఉండటంతో బాగా దుర్వాసన రావటంతో ఇరుగు పొరుగు వారు చూసి సమాచారం అందించారు. మృతురాలు గత కొంత కాలంగా అస్తమా వ్యాధితో బాధపడుతున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపినట్లు మృతురాలి చిన్న కోడలు లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మోత్కూర్ ఇంచార్జ్ ఎంపీడీవోగా శంకరయ్య



మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ ఇంచార్జ్ ఎంపిడివోగా శంకరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మోత్కూర్ ఎంపిడివో పోరెడ్డి మనోహర్ రెడ్డి, ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో అడ్డగూడూరు ఎంపిడివోగా పనిచేస్తున్న శంకరయ్యను మోత్కూర్ ఇంఛార్జ్ ఎంపిడివోగా నియమించారు.

# రైతు భరోసా అమలు చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్

పాలకవీడు మేజర్ న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతు భరోసా కింద ఖరీఫ్ సీజన్లో మొదటి విడత 7500 రూపాయలు రైతుల ఖాతాలో జమ చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 8 నెలలవుతున్న విదివిధానాల పేరిట రైతుల ఖాతాలో జమ చేయాల్సిన రైతు భరోసా డబ్బులను జాప్యం చేయడం అన్యాయమని ఆయన అన్నారు. 10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని అదేవిధంగా ఎమ్మెల్యేలు ఎంపీలు ఎమ్మెల్సీలు జడ్పీచైర్మన్లు వివిధ ప్రజాప్రతినిధులుగా వ్యవహరిస్తున్న వారికి రైతు భరోసా వర్తింప చేయవద్దని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ ఎక్స్ జెడ్పిటిసి నరసింహ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మట్టేష్, రైతు సంఘ నాయకులు వడ్డే సైదయ్య, మండల నాయకులు గుర్రం ధనమూర్తి పురుషోత్తం రెడ్డి, ఏసురత్నం మాల్లారెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ ః ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

తలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృాఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు. రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరుపుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రభుత్వ ఆస్పత్రులలో వడదెబ్బకు గురైన వారికి ఇచ్చేందుకు కనీసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో పెట్టలేదు.

# కాస్ట్ టూ కాస్ట్ మెగా ఫ్యామిలీ ఫుట్‌వేర్, బొటిక్ షోరూం ప్రారంభం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన కాస్ట్ టూ కాస్ట్ మెగా ఫ్యామిలీ ఫుట్‌వేర్, బొటిక్ షోరూమ్‌ను వైద్యులు జాస్తి సుబ్బారావు, మునిసిపల్ చైర్ ఉమెన్ సామినేని ప్రమీల రమేష్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన వస్తువులు అందించి వినియోగదారుల అభిమానం చురగొనాలని ఆకాంక్షించారు. వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, పీసీసీ డెలిగేట్ సీహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, ఎర్నేని బాబు, నిర్వాహకులు షేక్ బాబ్జి, తస్మీర్ పాషా, మేనేజర్ నసీన్, షరీనా, కౌన్సిలర్ కె జ్యోతి శ్రీనివాస్ యాదవ్, కొండల్ రెడ్డి, గురుమూర్తి పాల్గొన్నారు.

# అపార్ట్‌మెంట్, ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

## వేగంగా యర్రవరం ప్రాంత అభివృద్ధి







కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : యర్రవరం గ్రామంలో ఏఎస్ఆర్ వృక్షం ఇన్‌ఫ్రా డెవలపర్స్ ఆధ్వర్యంలో స్టూడియో అపార్ట్మెంట్, ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నలజాల జగన్నాధం మాట్లాడుతూ 5 ఎకరాల్లో వెంచర్ ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఏఎస్ఆర్ వృక్షం ఇన్‌ఫ్రా డెవలపర్స్ చైర్మన్ ఆవుల సైదేశ్వరరావు, చాపల భాస్కర్, పోచం నర్సిరెడ్డి, వట్టెం మనోహర్, సురేష్, హరినాథ్, బ్రహ్మం, వరప్రసాద్, గంగాధర్, నాగేశ్వరరావు, రాంబాబు, అంజి పాల్గొన్నారు.

# ఇన్‌ఛార్జ్ ఎంపిడివోగా సుందరయ్య



శాలిగౌరారం మేజర్ న్యూస్ః శాలిగౌరారం మండల పరిషత్ ఇన్‌చార్జ్ ఎంపిడివోగా గాదరి సుందరయ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఎంపిడివోగా పనిచేసిన లక్ష్మయ్య శనివారం పదవి విరమణ పొందడంతో కార్యాలయ సూపరిండెంట్‌గా పనిచేస్తున్న గాదరి సుందరయ్య పూర్తిస్థాయి ఇన్‌చార్జీ ఎంపిడివోగా నియమిస్తూ జెడ్పీసీఈఓ నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఆయన ఉత్తర్వుల మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

# సామాజిక కార్యక్రమాలతోనే లయన్స్‌క్లబ్‌లకు గుర్తింపు

## వైస్ గవర్నర్ కేవీ ప్రసాద్



శాలిగౌరారం మేజర్ న్యూస్ః సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృత స్థాయిలో చేసినపుడే లయన్స్ క్లబ్‌లకు గుర్తింపు ఉంటుందని నల్గొండ ఖమ్మం జిల్లాల రెండవ వైస్ గవర్నర్ కేవి ప్రసాద్ అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కేవీ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టడంలో శాలిగౌరారం క్లబ్ ముందంజలో ఉందన్నారు. క్లబ్ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన డెంకల సత్యనారాయణతో పాటు కార్యవర్గాన్ని కేవీ ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా కార్యదర్శి సింహాద్రి శివశంకర్ రావు, కోశాధికారి తుమ్మలూరి మురళీధర్ రెడ్డి, జిఎస్‌టి కోర్డినేటర్ కోడే సతీష్ కుమార్, జెల్లా దశరథ తదితరులు పాల్గొన్నారు.

# అటవీశాఖ మంత్రి కొండా సురేఖను కలిసిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ మేజర్ న్యూస్ః దేవరకొండ నియోజకవర్గంలోని అటవీ భూ సమస్యల పరిష్కారానికై తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖని వారి కార్యాలయంలో కలిసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు ఎదుర్కుంటున్న భూ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించార న్నారు. వారితో పాటు నేరేడుగొమ్ము మండల ఎంపిపి బిక్కు నాయక్, డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్లు, నాయిని మాధవరెడ్డి, మాజీ ఎంపిటిసి గోవిందు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పారిశుద్యం విషయంలో

# పంచాయతీ కార్యదర్శుల పై ఆగ్రహం

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః సోమవారం నాడు మిర్యాలగూడ మండలంలో స్థానిక ఎండివో ఆఫీస్‌లో స్థానిక ఎంపిడివో స్థానిక ఎమ్మార్వో ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ హాజరైనారు. గ్రామాలలో దోమలు రాకుండా దోమల మందు మలేరియా డెంగు విరోచనాలు వాంతులు రాకుండా సరైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. తర్వాత వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపిడివో, ఎంఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి హెల్త్ అసిస్టెంట్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

***జిల్లా గిరిజన అభివృద్ధి సహాయ సంక్షేమ అధికారిగా వెంకటేశ్వర్లు***

మిర్యాలగూడ పట్టణానికి చెందిన గిరిజన సాంఘీక సంక్షేమ అధికారి ఎస్టీ వార్డెన్ వెంకటేశ్వర్లును జిల్లా గిరిజన సంక్షేమ సహాయ అధికారిగా ఎఫ్ఎసి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నియామక పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమానికి గిరిజన హాస్టల్ వార్డెన్లు లక్ష్మణ్, సతీష్, శేఖర్ రెడ్డి, దామచర్ల గిరిజన హాస్టల్ వార్డెన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# డాక్టర్ శంకర్ నాయక్‌కు జాతీయ డాక్టర్స్‌డే శుభాకాంక్షలు



దేవరకొండ మేజర్ న్యూస్ః పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన లక్ష్మీ విజయ హాస్పిటల్ డాక్టర్ శంకర్ నాయక్‌కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు జాతీయ డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపారు. వైద్య వృత్తి అనేది మానవ జీవనశైలికి ఎంతో ప్రాముఖ్యమైనది డాక్టర్ అంటే దైవంతో సమానం మారుమూల గిరిజన ప్రాంతంలో వైద్య సేవలు అందిస్తూ తక్కువ ఫీజుతో మంచి వైద్యం అందిస్తున్న అందుకు డాక్టర్ శంకర్ ధర్మపత్ని డాక్టర్ విజయకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చొల్లేటి భాస్కరాచారి పాల్గొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్‌ను సన్మానించిన రైస్ మిల్లర్స్



మోత్కూర్ మేజర్ న్యూస్ః సింగిల్ విండో చైర్మన్‌గా ఎన్నికైన పేలపూడి వెంకటేశ్వర్లను మోత్కూర్ రైస్ మిల్లర్స్ ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ మిట్టపల్లి నాగేష్, సోమ నర్సయ్య, బుస్స శ్రీనివాస్, సోమ వెంకటేశ్వర్లు, తిప్పరిశెట్టి రాజవీరయ్య, సకినాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని హాజీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్తు 15వ ఆర్థక సంఘం నిధుల నుండి ఓపెన్ జిమ్ 3లక్షలు శంకుస్థాపన ,బాబాసాహెబ్ అంబేద్కర్, స్వామి వివేకానంద, పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహాలు ఏర్పాటు వివిధఅభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి, పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగౌని వెంకటేష్ గౌడ్ ,నాగినేనిపల్లి ఎంపీటీసి సభ్యులు ఫక్కీరు రాజేందర్‌రెడ్డి, ఎల్లగౌడ్ పాల్గొన్నారు.



# సూర్య కథనానికి అపూర్వ స్పందన

## - వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్లు కథనంపై స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక ఇంజనీర్

## - ఆకతాయిలు నల్లాను పాడు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామంలో గ్రామస్తులకు మిషన్ భగీరథ నీళ్లు అందిస్తున్న నల్లాను ఆదివారం కొంత మంది ఆకతాయిలు బండ రాయితో గట్టిగా కొట్టడం వల్ల నల్లా ఎటు తిరగకుండా పూర్తిగా చెడిపోయి ఉదయం నుండి సాయంత్రం వరకు వృథాగా మిషన్ భగీరథ నీళ్ళు పోసినది. దీనిపై సూర్య దినపత్రికలో సోమవారం "వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీళ్ళు" అనే కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన మిషన్ భగీరథ మండల సహాయక ఇంజనీర్ బొలిషెట్టి మణిదీప్ గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి సోమవారం నల్లాను సరి చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సూర్య దినపత్రికకు, సహాయక ఇంజనీర్ కు కృతజ్ఞతలు తెలిపారు. మళ్లీ ఎవరైనా నల్లాను ఆకతాయిలు పాడు చేసినట్లయితే చట్టపరిమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే త్వరలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ఉన్న ప్రతి ఒక్కరికీ నల్లా ద్వారా మిషన్ భగీరథ నీళ్ళు అందించుటకు పై అధికారులకు నివేదిక తయారు చేసి పంపామని తెలిపారు.

# స్ఫటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో సోమవారం వేకువ జామున సుప్రభాతంతో మొదలై నిత్యారాధనలతోపాటు ప్రత్యేక అర్చనలు చేపట్టారు. ఆర్జిత సేవ రాత్రి ప్రతిష్ట మూర్తులకు ఆరాధన సహస్రనామార్చన నిర్వహించారు. అనుబంధంగా కొనసాగుతున్న మందిరంలో రామలింగేశ్వరుని కొలుస్తూ అభిషేకం అర్చనలు, రుద్రహోమం నిర్వహించారు. పాత గుట్ట ఆలయంలో లక్ష్మీ నరసింహ స్వామిని ఆరాధిస్తూ నిత్య ఆరాధనతో పాటు కళ్యాణోత్సవ పర్వాలు నిర్వహించారు. రాత్రి ఏడు గంటల 30 నిమిషాలకు అర్చన రాత్రి ఎనిమిది గంటల పదిహేను నిమిషాలకు దర్శనాలు ప్రారంభం 9 గంటలకు ఆగింపు అనగా నివేదన తదుపరి ద్వారబంధన. సోమవారం వచ్చిన ఆదాయం 20,84,631.

# ఆటో కార్మికుల గిరి ప్రదక్షిణ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ సోమవారం యాదగిరిగుట్ట కొండచుట్టూ గిరిప్రదక్షిణ చేసిన కొండపైకి నడిపే ఆటో కార్మికులు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి రావాలని కోరుతూ గిరిప్రదక్షిణ చేసి వైకుంఠ ద్వారం వద్ద కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసిన ఆటో కార్మికులు. బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ ఆటో కార్మికులము యాదగిరిగుట్ట కొండ చుట్టూ గిరిప్రదక్షిన చేశామని ఆటకార్మికులు తెలిపారు. అధిష్టానం బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# డిసిసిబి ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి ఛైర్మన్ పదవికి ఏకగ్రీవంగా మునుగోడు పిఎసిఎస్ ఛైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా సోమవారం మునుగోడు మండలానికి చెందిన ఎంపీపీ కర్నాటి స్వామీ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి పూలబొకే తో శుభాకాంక్షలు తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తూ రైతు పక్షపాతిగా పని చేస్తున్న కుంభం శ్రీనివాస్ రెడ్డి మండలం నుండి ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో జిల్లా రైతులకు మేలు చేయాలని వారు ఆకాంక్షించారు. డిసిసిబి ఛైర్మన్ పదవిని మునుగోడు మండలానికి తీసుకురావడానికి కీలక పాత్ర పోషించిన మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కల్వకుంట్ల మాజీ సర్పంచ్ పగిల్ల బిక్షం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందుల బీరప్ప, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, జక్కల శ్రీనివాస్ యాదవ్, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, పాలకూరి యాదయ్య, తాటికొండ సైదులు, ఏరుకొండ అంజయ్య, బొల్లం వెంకన్న, మాధగోని రాజేష్, బోయ సురేష్, కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి చిన్నారెడ్డి, మాదగోని యాదయ్య, దుబ్బ ప్రభాకర్,జంగిలీ నాగరాజు, అనంత సాయి కుమార్ గౌడ్, సునీల్ సులేమాన్, బీసం విజయ్ కుమార్, సాగర్ల లింగ స్వామీ, పోలే రాజు, పందుల సంపత్ కాటం వెంకన్న, జిట్టగోని సైదులు తదితరులు ఉన్నారు.

***కోదాడ రూరల్ :*** నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షుడిగా ఎన్నికైన కుంభం శ్రీనివాసరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. సొసైటీల చైర్మన్లు నంబూరి సూర్యం, ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, రఘుపతి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కందరబోయిన వీరస్వామి, సైదయ్య పాల్గొన్నారు.



# శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర దేవాలయంలో గోపృష్ఠ దర్శనం



భువనగిరి, మేజర్‌న్యూస్ ః శ్రీ స్వర్ణగిరి వెంకటేశ్వర దేవాలయంలో ఉదయం 5 గంటలకు ప్రారంబమైన సుప్రభాత కార్యక్రమము తరువాత భక్తులు గోపృష్ఠ దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేదాలు చెబుతున్నట్టుగా సమస్త బ్రహ్మాది దేవతలు సృష్టిలో ఉండే 33 కోట్ల మంది దేవతలు గోస్వరూపంలో ఉంటారని భావిస్తూ,భక్తులు గోపృష్ఠ దర్శనం చేసుకుంటారని తెల్పారు. స్వామి హృదయ స్దానంలో ఉండే లక్ష్మీ స్దానం గోపృష్ఠ దర్శనం ద్వార సాక్షాత్తుగా అమ్మవారిని చూసిన ప్రీతి కలుగుతుందని భావిస్తారు. ఈ కార్యక్రమములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని స్వామి వారి ఆశ్సీస్సులను అందుకున్నారు.

# సిఎం సహాయనిది నిరుపేదలకు వరప్రదాయని

## కాంగ్రెస్ నాయకులు మందుల బీరప్ప

మునుగోడు, మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిది నిరుపేదలకు వరప్రదాయిని అని కాంగ్రెస్ పార్టీ నాయకులు మందుల బీరప్ప అన్నారు. సోమవారం మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కృష్ణ తండ్రి సోమయ్య అనారోగ్యంతో హాస్పిటల్లో వైద్యం చేయించుకోని ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసున్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ. 24,000/- రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందజేసినారు. ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దండు లింగస్వామి, మందులు అంజయ్య, ఐతరాజు పెద్దలు, అయితగోని బిక్షమయ్య, అద్దంకి రామలింగం, ఓర్సు వెంకన్న,యనమల రామారావు, అద్దంకి సుమన్, బొల్ల ప్రవీణ్, పెరమళ్ళ రమేష్, నగేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

